31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 04 నవంబర్ 2025 పేజీలు : 8

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 3 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని,ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాల న్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ధర్మపురి దేవస్థానాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం

◆ఆలయ మాస్టర్ ప్లాన్ రివ్యూలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**



జగిత్యాల జిల్లా, ధర్మపురి క్షేత్ర శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గోదావరి పుష్కరాలకు కూడా సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధర్మపురి దేవస్థాన మాస్టర్ ప్లాన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంటు కమిషనర్ హరీష్, డిపార్టుమెంటు ఉన్నతాధికారులు, ఆలయ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... వందలాది సంవత్సరాలు చరిత్ర గల ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు ఆగమశాస్త్రం, వేద పండితులు, స్థానికుల, భక్తులు మనోభావాలకు అనుగుణంగా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురిలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభు మూర్తి, ఋషులు, దేవతలు సంచరించిన పవిత్ర ప్రాంతం, ఈ అంశం దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. దాంతోపాటు, 2027 జూలై లో రానున్న



గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని మంత్రి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్ కు అవసరమైన స్థల సేకరణ వివరాలు మంత్రి, అధికారులను అడిగి సంపూర్ణంగా తెలుసుకున్నారు. స్థల పురాణం ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం రూ. 50 కోట్లతో చేపట్టే నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని చెప్పారు.

**సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు**

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...తన సొంత నియోజకవర్గంలో కొలువై ఉన్న స్వామివారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇంత పని ఒత్తిడిలోనూ తమ టెంపుల్ కోసం ప్రత్యేకంగా టైం కేటాయించి... అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ టెంపుల్ కోసం అయ్యే స్థల సేకరణకి సంబంధించిన అంశాల్లో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు. అందరి సహకారంతో గోదావరి పుష్కరాలు కూడా విజయవంతంగా చేస్తామని హామీనిస్తున్నట్లు వెల్లడించారు.

**మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ధర్మపురి టెంపుల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు..**

1. ప్రధాన దేవాలయ విస్తరణ, వైకుంఠ ద్వార నిర్మాణం, క్యూలైన్ కాంప్లెక్స్, టిన్ షెడ్స్.
2. వ్రత మండప నిర్మాణం, కాలక్షేప మండప నిర్మాణం
3. ప్రసాదం కౌంటర్ల నిర్మాణం, నిత్య కళ్యాణ మండప నిర్మాణం, మహా ప్రాకార నిర్మాణ, రథశాల నిర్మాణ, జల ప్రసాదం డ్రింకింగ్ వాటర్ వసతుల ఏర్పాట్లు.

గోదావరి తీరంలో గల స్థలంలో చేపట్టే నిర్మాణాలు

1. పెద్ద డార్మిటరీ హాల్స్

2లో

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

◆జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 3 :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వైద్యాధికారులకు సూచించారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత శిశు ఆస్పత్రిని,ఆక్సిజన్ ప్లాంట్ను సందర్శించి అందుబాటులో ఉన్న పడకలు,ఆక్సిజన్,డ్రగ్స్,స్టాఫ్ హాజరు రిజిస్టర్ను ఎమ్మెల్యే డా. సంజయ్ పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలపై సమీక్షిం చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ ఆసుపత్రిలో మందులు పూర్తి వివరాలు,కొత్త ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగిందని, ఆక్సిజన్ ఉపయోగించడం,డ్రగ్స్ విషయంలో కొంత నిధులు అవసర మని తన దృష్టికి వచ్చింద న్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ ఈ విషయమై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. స్పందించిన మంత్రి అడ్లూరి విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదార రాజనర్సింహా దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కృషి చేస్తానన్నారు. మాతా శిశు ఆసుపత్రిలో చుట్టూ పక్కన 4 జిల్లాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుందని, ఆసుపత్రిని విస్తరించే విధంగా రూ.200 కోట్లతో 230 పడకల ఆసుపత్రి మంజూరు అయిందని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందని అధికారులు తెలిపారని ఎమ్మెల్యే అన్నారు. క్రిటికల్




కేర్ యూనిట్ కూడా పూర్తి అయిందని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, సూపరిండెంట్ కృష్ణమూర్తి, ఆర్ఎంవోలు డా. సుమన్, మోహన్ రావు, డా.గీతిక, డా. నవీన్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు

**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, నవంబర్, 03 :** మహిళా క్రికెట్ చరిత్రలో నూతన అధ్యయనానికి నాంది పలకడమే కాకుండా చరిత్ర పుటల్లో నిలిచిపోయే విధంగా చారిత్రాత్మక విజయాన్ని అందించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలుచుకున్న సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా క్రికెట్ జట్టు సమిష్టిగా రాణిస్తూ ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటున్నాయని చాలా చక్కటి సమన్వయంతో కోచ్ అమోల్ ముజుందార్ మార్గదర్శకమున మ్యాచ్లను గెలవడం చాలా హర్షించదగ్గ



విషయమని వారు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా క్రికెట్ జట్టు అన్ని రంగాలలో చాలా గొప్పగా రాణించడమే కాకుండా టైటిల్ గెలవడమే లక్ష్యంగా కృషి చేసినదని మరియు పలు రికార్డులను తిరగ రాయడం చాలా గొప్ప విషయమని వారు హర్షం వ్యక్తం చేశారు. నిన్న ముంబైలో దక్షిణాఫ్రికా తో జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్ లో ఓవరాల్ టీం గా అద్భుత ప్రదర్శన కనబరిచి విశ్వ విజేతగా నిలవడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు.హర్మన్ ప్రిత్ కౌర్ సారథ్యంలో భారత మహిళా జట్టు అపూర్వ విజయాలు సాధించడం దేశానికే గర్వకారణమని ముఖ్యంగా సొంత గడ్డపై సొంత ప్రేక్షకుల మధ్య ఒత్తిడిని ఎదుర్కొని ఆల్ రౌండ్ షో తో రాణించి సగర్వంగా

2లో

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 3 :** ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్ లో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్లు వాడే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులకు ఓటి పిలు చెప్పవద్దని సూచించారు. షీటీం,డయల్ 100, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించాడు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 03 :** కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ఏల్లా రెడ్డి పేట మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలోని శివాలయంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పురాతన శివాలయంలో మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం మహిళలు ఘనంగా దీపోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పలు ఆలయాలను దర్శించుకున్నారు. మహిళలు గతనెల రోజులుగా దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం మహిళలు విశేషంగా నేతిదీపాలను వెలిగించి ఈశ్వరునికి అర్పించారు. అదేవిధంగా ఆలయ పూజారులకు ఉసరికాయలపై దీపాన్ని వెలగించి భక్తులు కట్నకానుకలు ఇచ్చి దీపారాధన చేశారు. సాయంత్రం దీపారాధన సమయంలో అత్యధిక రద్దీ కనిపించింది. మండల వ్యాప్తంగా మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

## భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపిన...

**మొదటి పేజీ తరువాయి...** టైటిల్ ని గెలుచుకున్నదని తెలిపారు. జయధ్వనుల మధ్య విజేతగా నిలిచిన భారత జట్టుకు ప్రపంచంలోనే పలు దేశాల నుండి అభినందనలు వెలబడుతున్నాయని చెప్పారు. ఈ విజయం భారతావని పండుగగా చేసుకున్నదని ప్రధానితో సహా ప్రముఖులందరూ భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలుపడం వారికి గొప్ప ఉత్సాహం ఇస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ కప్ టైటిల్ ని గెలుచుకున్న సందర్భంగా స్వీట్లను పంచి ఆనందాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ జయహో భారత్ జయహో అనే నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దంపతులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 3 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దంపతులు వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి నదీ తీరంలోని శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి సోమవారం కార్తీక మాసం పురస్కరించుకొని కోటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎస్పీ దంపతులకు స్వామి వారి శేష వస్త్రంతో పాటు తీర్థప్రసాదం అందించి ఆశీర్వచనం ఇచ్చారు. జగిత్యాల డి ఎస్పీ రఘుచందర్ దంపతులు శ్రీ కోటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి సిఐ రాంనరసింహారెడ్డి, వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్, ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి దేవస్థానాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** నిర్మాణం, స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు డ్రెస్ ఛేంజింగ్ రూమ్స్ నిర్మాణం

2. సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం, షవర్స్ నిర్మాణం, జలప్రసాదం వసతి, మండప నిర్మాణం, నిత్యాన్నదాన భవనం నిర్మాణం.

**ప్రతిపాదిత అభివృద్ధి పనులు**

1. శ్రీ యోగనృసింహస్వామి (ప్రధాన దేవాలయం) ఆలయం పునఃనిర్మాణం 1) రూ.2000 లక్షలు

2) శ్రీ ఉగ్రనరసింహస్వామి దేవాలయం పునఃనిర్మాణం రూ.550 లక్షలు

3) శ్రీ యమధర్మరాజు దేవాలయం పునఃనిర్మాణం రూ.20 లక్షలు

4) రథశాల మరియు 3 రథముల నిర్మాణము రూ.300 లక్షలు

5) బ్రాహ్మణ సంఘ భవనం ప్రక్కన కళ్యాణ మండపం నిర్మాణం రూ.700 లక్షలు

6) బ్రహ్మపుష్కరిణి (కోనేరు) రెనవేషన్ రూ.400 లక్షలు

7) దేవాలయములో నూతన హోమశాల నిర్మాణం. రూ.50 లక్షలు

8) శ్రీ సత్యవతి దేవాలయం (ఇసుకస్థంభం) అభివృద్ధి రూ.30 లక్షలు

9) గోదావరి తీరమున రెండు (2) పెద్ద డార్మిటరీ హాల్స్ నిర్మాణం రూ.300 లక్షలు

10) గోదావరి తీరమున స్త్రీలకు శాశ్వతంగా డ్రెస్ చేంజింగ్ రూంలు రూ.70 లక్షలు

11) గోదావరి తీరమున శాశ్వత సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం రూ.80 లక్షలు

12) వి.వి.ఐ.పిల కొరకు అన్ని రకాల సౌకర్యాలతో 4 సూట్ నిర్మాణం రూ.310 లక్షలు 13) చింతామణి చెరువులో వరాహామూర్తి విగ్రహం ఏర్పాటు రూ.75 లక్షలు

14) వివిధ అవసర అభివృద్ధి నిర్మాణ పనులు &"క్యూ" లైన్స్ ఏర్పాటు రూ.115 లక్షలు

మొత్తం రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం : సీపీ గౌష్ ఆలం ఐపిఎస్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ :** మహిళలు, యువతులు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆకతాయిలు లేదా ఇతర వేధింపుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఏ మాత్రం భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌష్ ఆలం స్పష్టం చేశారు. జిల్లాలో మహిళల భద్రత కోసం షీటీమ్స్ తో పాటు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.



**నిర్భయంగా ఫిర్యాదు చేయండి:**

విద్యార్థినులు లేదా మహిళలు ఎవరైనా అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హామీ ఇచ్చారు. కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, పని చేసే ప్రదేశాలలో వేధింపులు ఎదురైనా, లేదా బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే షీ టీమ్ పోలీసులను ఆశ్రయించాలని, వారికి సత్వర న్యాయం చేకూరుస్తామని పేర్కొన్నారు.

**అవగాహన కార్యక్రమాలు - చర్యలు:**

అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా 42 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ మరియు హుజరాబాద్ సబ్ డివిజన్లలో షీ టీమ్ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, వీడియోల ద్వారా షీ టీమ్ మరియు 'టి సేఫ్' (T. SAFE) యాప్ గురించి విద్యార్థులకు మరింత చేరువయ్యేలా అవగాహన కల్పించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల వినియోగంలో మహిళలు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించాలని సీపీ సూచించారు.

**అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలు (అక్టోబర్ మాసం):**

**క్రిమినల్ కేసులు నమోదు: 8**

**పెట్టీ కేసులు నమోదు : 2**

కౌన్సిలింగ్: 13 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

నిఘా & పట్టుబడినవారు: 70 హాట్‌స్పాట్‌లలో నిఘా ఉంచి, 38 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించారు.

**సంప్రదించవలసిన మార్గాలు:**

నేరుగా పోలీసులను సంప్రదించలేని వారు తమ వివరాలు గోప్యంగా ఉంచబడేలా డయల్ 100 కు లేదా 8712670759 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించవచ్చు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు భద్రత కోసం T. SAFE APPను తప్పక వినియోగించుకోవాలని సీపీ సూచించారు. అమ్మాయిలను ఎలాంటి ఇబ్బందికి గురి చేసినా కఠిన చర్యలు తప్పవని సీపీ గౌష్ ఆలం గారు హెచ్చరించారు.

### మంత్రి చేతుల మీదుగా సగర సంఘం

# ప్రతిభా పురస్కారాలు అందజేత



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 03 :** తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల అవార్డు బహుమతుల ప్రధాన ఉత్సవం నిర్వహించారు. కాగా వీణవంక మండలంలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన పొట్ల శ్రీ వెస్ట్రన్ డాన్సు విభాగంలో ప్రతిభ కనబర్చింది. కాగా ఆ చిన్నారి ప్రత్యేక బహుమతికి ఎంపిక కాగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆమెకు మెడల్‌తో పాటు సర్టిఫికెట్, షీల్డు, నగదు బహుమతి అందజేశారు. అలాగే జిల్లాకు చెందిన పలువురికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పరి శేఖర సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదబుద్దుల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమార స్వామి సగర, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, నాయకులు మార్క సురేష్, ఉప్పరి మహేందర్ సగర, గారు,. శ్రీ సాయి గణేష్ సగర, కానిగంటి శ్రీనివాస్ సగరతో పాటు కుల బంధువులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతలకు

# విఘాతం కలిగించే వారిపై చర్యలు

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , నవంబర్ 3 :** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు,ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం , అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దు

**-పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి**
**-రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పిజి కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి యాద రామకృష్ణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 3 :** విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని, పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పిజి కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ కార్యదర్శి యాద రామకృష్ణ అన్నారు. సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బకాయిలు చెల్లించకపోవడంతో సోమవారం ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక బంద్ పాటిస్తున్నాయన్నారు. ఉన్నత విద్య కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వం దోపిడిదారులుగా చూడటం సరికాదని, ఇప్పటి వరకు 8వేల కోట్లకు పైగా బకాయిలు ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలకు బాకీ పడిందని, ఇటీవలే ప్రభుత్వంతో చర్యలు జరిపిన సందర్భంలో దసరాకు రూ.300 కోట్లు, దీపావళికి రూ.300 కోట్ల బకాయిలు చెల్లిస్తామని మాట ఇచ్చి ఇప్పటికీ విడుదల చేయకపోవడంతో తాము ఇంకా ఇబ్బందులు ఎదుర్కోలేక కళాశాలలను నిరవధికంగా బంద్ చేస్తున్నామని, గత కొన్నేళ్లుగా అప్పులు తెచ్చి కళాశాలలను నడుపుతున్నామని, ప్రస్తుతం అధ్యాపకులకు వేతనాలు సైతం చెల్లించలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం ఓత్తిడి తేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కళాశాలల్లో విజిలెన్స్ తనిఖీలు చేపడుతుందని, కళాశాలల్లో విజిలెన్స్ తనిఖీలు కొత్త కాదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, ప్రభుత్వం బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలలు నిరవధికంగా బంద్ ఉంటాయన్నారు. ఈ సమావేశంలో శ్రీపాద నరేష్, ముసిపట్ల రాజేందర్, పల్లెర్ల నరేష్, లింగమూర్తి, కొక్కు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద సారు ఇదేం తీరు....?

**-భోజన నిర్వాహులపై పెద్దసారు గుస్సా ఎందుకో..?**
**-వంట చేయటం మానుకోవాలని వేధింపులు**
**-స్వయంగా దరఖాస్తు రాసి సంతకాలు తీసుకున్న వైనం**
**-నామమాత్రంగా విచారణ చేసిన తహసీల్దార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం నవంబర్ (03) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు విద్యతో పాటు,వారికి కావలసిన పుస్తకాలు దుస్తులను అందించడంతోపాటు అల్పాహారం,మధ్యాహ్న భోజనం అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుంది. మధ్యాహ్నం భోజనం చాలీచాలని వేతనం రావలసిన జీతవేతన బత్యాలు సకాలంలో అందిన అందకపోయినా. విద్యార్థులకు భోజనం అందించడంలో ఏనాడూ వెనక్కి తగ్గలేదు.భోజనం నిర్వాహకులకు సహకారం అందించడం లో కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేయడంతో విద్యార్థులకు భోజనం అందిచడంలో నిర్వాహకులు తివ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పెద్ద సార్ కు నచ్చదని మధ్యాహ్నం భోజన నిర్వాహకులను మానివేయించి స్వయంగా తననే దరఖాస్తులు రాసి సంతకం తీసుకున్న ప్రధానోపాధ్యాయుడు కథనం వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6 వతరగతినుండి 10 వ తరగతి వరకు 140 మంది విధ్యర్థులు చదువుతున్నారు.విధ్యర్థులకు మధ్యాహ్నం భోజనం ఎర్పాటు కోసం గ్రామనికి చెందిన నారే చిన్ను మరియు సాయిలు,మేఘన కుంటుబ సభ్యులు గత 16 సత్సరాల నుండి విధ్యర్థులకు మధ్యాహ్నం భోజనాలు అందిస్తున్నరు. గత కోంత కాలంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రాజేందర్ మధ్యాహ్న భోజన నిర్వాహకుల పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎలాంటి వంటలు చేసినా బాగుండడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నట్లు మధ్యాహ్నం భోజన నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మేరకు రెండు రోజుల క్రితం తానే స్వయంగా రాజీనామా దరఖాస్తులు రాసి చిన్ను సాయిలు సంతకాలు తీసుకున్న తర్వాత మేఘన సంతకం చేయమని కోరగా తాను తిరస్కరించినట్లు పేర్కొంది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఇబ్రహింపట్నం తాహసిల్దార్ వరప్రసాద్ పాఠశాలను సందర్శించి నిలిచిపోయిన మధ్యాహ్నం భోజనం విషయాన్ని పరిశీలించాడు .ప్రకనే ఉన్న ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నం భోజనం నిర్వాహకులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు భోజన ఏర్పాటు చేయించి విద్యార్థులకు తాత్కాలిక విచారణ చేపట్టారు.

**పావుకిలో పెసరపప్పు పది రూపాయలు చింతపండు...**

విద్యార్థులకు ఉదయం రాగిజావ ,మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారంగా పులుసు పప్పు,టమాట మిల్ మేకర్, నీళ్ల పప్పు,కూరగాయలు, గుడ్లు అందజేస్తున్న పావుకిలో పప్పు పది రూపాయల చింతపండుతో మధ్యాహ్నం భోజనం పూర్తి చేస్తున్నావని తరచు నిర్వాహకులపై ఆరోపణలు చేస్తున్న చాలీచాలని జీతాలు, విద్యార్థులకు మధ్యాహ్నం భోజనానికి ఉపయోగించిన సామాగ్రి డబ్బులు సకాలంలో రాక పోయినా ఏనాడు భోజనం ఆపలేదని నిర్వాహకులు పేర్కొన్నారు.

**అనారోగ్యం పేరిట రాజీనామా లేక...**

కొద్దిరోజుల క్రితం ప్రదానోపాధ్యా యుడిగ వచ్చిన రాజేందర్ చిన్నును వంట విషయంలో తప్పుపడుతూ వస్తున్నాడు.మధ్యాహ్న భోజనం వండొద్దంటూ ఒత్తిడి తెస్తున్నాడు.అనారోగ్యంతో ఉండడంతో భోజనం వండటం వీలు కాదని,రాజీనామా చేస్తున్నానంటూ ఆయనే స్వయంగా లేఖరాసి ఉన్నతాధికారులకు పంపించాడు. దీంతో ఆమె శనివారం వంట చేసేందుకు రాలేదు.

**వంట రుచికరంగా ఉన్న తప్పని ఆరోపణలు..**

విద్యార్థులకు నచ్చిన రీతిలో మధ్యాహ్నం భోజనం చేస్తూ వారి ఇష్టానుసారంగా రోజువారి మెనూ ప్రకారం కూరలు వడ్డింస్తున్న ప్రధానోపాధ్యాయుడికి ఎందుకు నచ్చటం లేదోనని తహసీల్దార్ వరప్రసాద్,ఏపీఎం శంకర్ కలిసి పాఠశాలకు వచ్చి చిన్నును విచారించారు.తాను వండిపెట్టడం పెద్ద సారుకు ఇష్టం లేక తరచూ వేధిస్తున్నాడని వివరించింది.తహశీల్దార్ విద్యార్థులను విచారించగా వంట రుచికరం గానే చేస్తోందని తెలిపారు. సోమవారం పాఠశాలకు వచ్చి విచారణ చేపడతామని తహసీల్దార్ సుచించారు.

**నామాత్రం అధికారుల తనిఖీలు ....**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గేటు ముందలే రెండు రాళ్ల గోడలు కొన్నాళ్లుగా అక్కడే ఉన్నాయి విద్యార్థులు ఆడుకునే క్రమంలో పాములుకాని తెలుగాని వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి శుక్రవారం పాఠశాల తనిఖీ నేపథ్యంలో అధికారులు నామ మాత్రంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి వెళ్తున్నారు తప్ప పాఠశాల పరిసరాల వైపు ఎనాడు చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గ్రామస్తుల సమక్షంలో విచారణ చేస్తాం**

**ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్**

మధ్యాహ్నం భోజన నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుల మధ్య జరుగుతున్న వివాదం గ్రామస్తులు,పాఠశాల కమిటీ, ఎంఇఓ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తాం.సక్రమంగా పని చేసే వారిని తీసివేసే ప్రసక్తి లేదు.

**మెనూ ప్రకారం భోజనం పెడుతున్నాం..**

**మధ్యాహ్నం భోజన సహాయకురాలు మేఘన**

దాదాపు 16 సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులు వెనుక ముందు అయినా ఏనాడు భోజనం పెట్టడం మానలేదు.మా కుటుంబం మొత్తం మధ్యాహ్నం భోజనం పైనే పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నం. ఇప్పటికీ 10 నెలలుగా జీతాలు రావడంలేదని అయినా పని చేస్తున్న, పెద్ద సారు మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాడు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి




**చురకలు ప్రతినిధి,జగిత్యాల,నవంబర్ 3 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను మెట్ పల్లి కోరుట్ల ఆర్డిఓలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి లు అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్,కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి లు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన



**చురకలు విలేకరి, బీర్పూర్, నవంబర్ 3 :** ఇటీవలే మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు బీర్పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను సోమవారం మండల వ్యవసాయాధికారి ఎన్. తిరుపతి పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలోని చర్లపల్లి, కమ్మునూరు, తుంగూరు,కొల్వాయి నేదునూరు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరి శీలించి నష్టాన్ని అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఏవో తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు అయ్యోరి వినోద్, వద్లూరి శిరీష, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్థంభ ప్రతిష్ట



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 3 :** జగిత్యాల పట్టణంలోని గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానంలో గత మూడు రోజులగా జరుగుతున్న దైవ కార్యక్రమాలతో ఆధ్యాత్మికత సంతరించకుంది. సోమవారం ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణులూ అత్యంత వైభవంగా నిర్వహించారు.బలిహరణ,త్రి కుండాత్మక యజ్ఞం, పూర్ణాహుతి, ఉమామహేశ్వర వ్రతం భక్తి,శ్రద్ధలతో వేద బ్రహ్మనోత్తములు నిర్వహించారు. వైభవంగా మూడు రోజులపాటు జరిగిన కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తి సి.రత్న పద్మవతి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గుంటి జగదీశ్వర్, ఊటూరి నాగభూషణం,పల్లెర్ల శంకర్రావు,నరేందుల అమర్, కొత్తపల్లి శ్రీనివాస్,ఊటురి లక్ష్మీనరసింహారావు,ఊటూరి భాస్కర్,ఉటూరి హరీష్, హరిత, ఉటూరి శ్రీనాథ్, తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# తులసీ కళ్యాణానికి దేవస్థానంలో ఏర్పాట్లు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ దేవస్థానంలో మంగళవారం నిర్వహించనున్న తులసీ కళ్యాణానికి ఏర్పాటు చేస్తున్నారు. శ్రీ మహా విష్ణువు అవతారాలలో ఎనిమిదవది శ్రీకృష్ణావతారం. కార్తీక శుద్ధ ఏకాదశి మొదలు కొని పౌర్ణమి వరకు పంచ పర్వాలలో తులసీ కృష్ణుల వివాహం జరపడం సనాతర సాంప్రదాయం. శ్రీవేణు గోపాల స్వామి ఆలయం వద్ద శేషప్ప కళా వేదికపై కార్తీక శుద్ధ చతుర్దశి... వైకుంఠ చతుర్ధశి సాయంత్రం కల్యాణం నిర్వహిం చడం సాంప్రదాయంగా ఉంది. కృష్ణునితో తులసికి అయ్యే వివాహం వివాహ రుతువును స్వాగతిస్తుంది. వివాహాలకు



మాఘాధి పంచకాలు తగినవి. తులసి వివాహ పర్వం కార్తీకంలో వస్తుంది. అంటే వివాహ రుతువుకు తులసి కృష్ణులకళ్యాణం పురోగామి అన్న మాట. శ్రీకృష్ణ విగ్రహానికి, తులసికి మధ్య అంతర పటంగా ఒకశాలువా పట్టు కుంటారు. తులసి వేళ్ళ వద్ద ఒక చెరుకు ముక్క ఉంచి, పసుపు అద్దిన గుడ్డలు,గాజులు మొదలైన ఆభరణాలను తులసి మొక్కకు కట్టి, పురోహితుడు. మంగళాష్టకాలు చదువుతూ వేదోక్త రీతిలో తంతు నిర్వహించాక తెర ఎత్తి, వివాహం జరిపించడం, ప్రసాదంగా నివేదన పదార్థాలను ప్రసాదంగా పంచడం సనాతన సంప్రదాయ ఆచారం. ఈ కార్యక్ర మంలో తులసి కోటలో పెద్ద ఉసిరిక కొమ్మను ఒక దానిని ఉంచడం ప్రత్యేకం. తులసితో కలిపి ఉసిరిక కొమ్మను పూజించడం, కాయలలో పూజా సమయాన దీపారాధన చేయడం ఆచారం. ఈ నేపథ్యంలో దేవస్థానం ఎసి, ఇఓ శ్రీనివాస్, దేవస్థానం కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు, అర్చకులు, సిబ్బంది మంగళవారం సాయంత్రం నిర్వహించనున్న తులసీ కళ్యాణ ఘట్టానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే శ్రీరామ లింగేశ్వరాలయంలో రాత్రి 10 నుండి 12గంటల వరకు మహా రుద్రాభిషేక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# సర్వే చేస్తే ఊరుకునేది లేదు....

**-అధికారులను అడ్డుకున్న బర్దిపూర్ గ్రామస్తులు**
**-అధికారులు సహకరించకపోతే రాస్తారోకో చేస్తాం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (03) :** గ్రామనికి చెందిన భూమిని అక్రమంగా పట్ట చేసుకున్న వ్యక్తి అదికారులు మద్దతు పలుకుతు సర్వే చేస్తె ఉపెక్షించేది లేదని కోరుతు సర్వే కు వచ్చిన అదికారులను అదు?కున్న సంఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని బర్దిపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.సోమవారం బర్దిపూర్ గ్రామనికీ చెందిన 376/2 సర్వే నెంబర్ భుమి లో 5.13 గుంటల భుమి సర్వే అధికారులను అడ్డుకున్నరు. గతంలో రియాపీటేషన్ ద్వారా డి1 పట్ట ద్వారా విమలబాయి కీ అందిచగా హన్మంతరావు కు విలసత్ రాగ 2018 లో ప్రభాకర్ రావు ధ్వార కేశాపుర్ గ్రామనికీ చెందిన నల్ల రమేష్ కు రిజర్వేషన్ కాగ సర్వే కోసం సదరు భుమి యజమాని ధరకాస్తు మేరకు సర్వే నిర్వహనకు వచ్చిన అదికారులతో గ్రామస్తులు వాగ్వాదం పెట్టకుని సర్వే ను అడ్డుకున్నారు. భుమి సర్వే కు పెట్టుకున్న వ్యక్తి రాకుండా ఎలా సర్వే చేస్తారని గ్రామనికీ సంబదిత 7 ఎకరాల భుమిని చుపించాలని అధికారులను నిలదిశారు.సర్వే అదికారులు ఎల్లతరబడి సర్వే కోసం పెట్టుకున్న రైతుల భుముల సర్వేలు చేయకపోగ నాయకుల, అదికారుల అండదండలు ఉన్న వారివి మాత్రం ఎలాంటి సమాచారం, వ్యక్తులు లేకుండానే సర్వేలు చేయడం ఎమిటని బర్దిపూర్ గ్రామస్తులు,మహిళా సంఘాల సభ్యులు వాపోతున్నారు.ఇప్పటికేన గ్రామనికీ సంబదిత భుమి పట్టను రద్దు చేయలని కోరారు.ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళసంఘ ల సభ్యులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాలకు కార్తీక శోభ

**-శివయ్యకు పంచామృత అభిషేకాలు**
**-ప్రత్యేక అలంకరణలో స్వామి వారు,అమ్మవారు**
**-11,365,1008 ఒత్తులు వెలిగించిన మహిళలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (03) :** కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా శివాలయాలకు కార్తిక శోభ నెలకొంది భక్తులు గోదావరి నదిలో పుణ్యాస్నాలు ఆచరించి సమీపంలోని శివాలయాలలో స్వామివారికి పంచామృత అభిషేకాలను నిర్వహించి ప్రత్యేక పుజలు నిర్వహిం చారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యమాపూర్, పక్కిర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, ములరాంపూర్,ఎద్దండి,కోమటి కొండాపూర్,వర్ష కొండ,కోజకొత్తూరు, కేశపూర్,డబ్బా,అమ్మక పేట్, ఇబ్రహీం పట్నం,ఎర్రపూర్ గ్రామాలలో సోమ వారం శివాలయాలలో పంచా మృత అభిషేకాలు అనతరం ప్రత్యేక అలంకరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసి భక్తులకు ప్రత్యేక హారతులు ఇచ్చి ఆశీర్వచనాలు చేశారు. మహిళలు పలు రకాల పిండి 11,365,1008 ఒత్తులు వెలిగించి మెక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామల ప్రజలు,భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహింపట్నంలో ప్రజావాణి కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (03) :** ప్రజాసమస్యల పరిషారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని తహసీల్ కార్యలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలుశాఖల కు చెందిన అదికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మంగ్యనాయక్, మండల పరిషత్ సీనియర్అసిస్టెంట్ లక్ష్మయ్య, అంగన్వాడీ సుపర్ వైజర్ శోభరాణి, ఎపియం ఎ శంకర్, కంప్యూటర్ అపరేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యావర్ రోడ్డును తక్షణమే విస్తరించాలి




**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 3 :** జగిత్యాల పట్టణంలో రద్దీగా ఉండే యావర్ రోడ్డును తక్షణమే విస్తరించాలని కోరుతూ పట్టణ అభివృద్ధి ప్రజా సేవా సంఘం అధ్యక్షుడు సూరజ్ శివశంకర్ ఆధ్వర్యంలో సభ్యులు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సూరజ్ శివశంకర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు రోడ్డు నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉంటుందని,వాహనాల రద్దీతో తరుచూగా ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు.ప్రభుత్వం స్పందించి యావర్ రోడ్డును తక్షణమే విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్, వెంకటాద్రి, మల్లయ్య,ప్రభాకర్,రమేష్,అంజయ్య,నరేష్,రాజు,రాజేశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర స్వామి సేవలు మరువలేనివి

**-టీ.జి.యు.యస్ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 03 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (న్యూ) మెట్పల్లిలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్)గా పనిచేస్తున్న వింజమూరి శ్రీధర స్వామి ఈరోజుతో ఉద్యోగ సేవ నుంచి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టిజియుఎస్) జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నునావత్ రాజు మాట్లాడుతూ శ్రీధరస్వామి విద్యా సేవలు అమూల్యమని,ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యాబోధనలో నిబద్ధతతో పని చేయాలని అభిలషించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, మండల విద్యాధికారి చంద్రశేఖర్,సిపిఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నల్ల పురుషోత్తం, మోడల్ స్కూల్ యూనియన్ బాధ్యులు ఆకుతోట నరేష్,బెజ్జరపు వెంకట రమణ తదితరులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పిబిఎస్ జీవ ఎరువు

**-వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (03) :** రైతులకు అందుబాటులో 50 శాతం సబ్సిడీ పైన పిబిఎస్ జివ ఎరువు(భాస్వరం కరిగించు బ్యాక్టీరియా) రైతువేదిక లో అందుబాటులో ఉంటుదని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ మండలం లోని రైతులు పిబిఎస్ కావాల్సిన వారు మండల కేంద్రం లోని రైతువేదిక సంప్రదించలన్నారు.నేలలో ప్రతి పంటకి వాడే డిఎపి, 20-20-13 వంటి ఎరువుల వల్ల నేలలో భాస్వరం మోతాదు పెరిగిపోతూ ఉంది.ఈ మోతాదు పెరుగుతూ ఉంటే మిగతా ముఖ్యమైన జింక్ లాంటి సూక్ష్మ పోషకాలు నేల నుండి పంటకి అందవు. పిబిఎస్ వాడినట్లయితే దీనిలోని బ్యాక్టీరియా నేలలో భాస్వరం నీ కరిగించి మొక్కకి అందేలా చేస్తుందని, కాంప్లెక్సు ఎరువుల పైన పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చునని పిబిఎస్ ఉపయోగేచే విదనంను వివరించారు.ఒక కేజీ పిబిఎస్ రుపాయలు 20కే ఎకరానికి 2కేజీలు వాడలని రైతులు ఈ అవకాశంను వినియెగించుకోవలి ఎఓ సుచించారు.

# శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం

**-స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన డాక్టర్ సత్యానారారణ స్వామి,ప్రజాప్రతినిధులు, నాయకులు**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట నవంబర్ 03 :** కార్తీక పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల భాగంగా శ్రీ రుక్మిణి సత్యం సమేత శ్రీ వేణుగోపాలస్వామి ని ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న బాలాలయం నుండి ఆశ్వ వాహనంపై శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామిని చిన్న వాహానంపై గోదాదేవీని భక్తి శ్రద్ధలతో మోళాతాళాలతో భక్తి పాటలతో భజనచేస్తూ ఊరేగింపుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుటకు ఆనాధిగా వస్తున్న సంప్రాదాయం ప్రకారంగా గ్రామ ప్రజల దర్శనార్థం తీసుకపోయి నిలిపారు,టపాసులు పేల్చి ఘనంగా ఎదురుకోలు కార్యక్రమాన్ని ఆలయ కమీటీ ఆద్యక్షులు గుండం సుదాకర్ రెడ్డి ఆద్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు బిట్కూరీ నవీవ్ చార్యులు శ్రీ వేణుగోపాలచార్యులు కన్నుల పండుగగా నిర్వహించారు.అక్కడి నుండి ప్రతి ఏటా ఏర్పాటు చేసే పశువుల అంగడి భజార్ స్థలంలో కళ్యాణ మంటపాన్ని స్వామి వారి కళ్యాణాన్ని ప్రజలు కూర్చుండి తిలకించే విదంగా చూడముచ్చటగా ఏర్పాటు చేసి శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీవేణుగోపాలస్వామిని గోదాదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసి కళ్యాణాన్ని చూడ ముచ్చటగా ఎంతో వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణాన్ని ఆశ్విణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి వసంత దంపతులు తాజా మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి,సింగిల్ విండో అద్యక్షులు గుండారపు కృష్ణా రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి,బండారి బాల్రెడ్డి,నంది కిషన్ ఆలయ కమీటీ ప్రతినిధులు పందిర్ల లింగంగౌడ్, జర్నలిస్ట్ శ్యామంతుల అనిల్,గడ్డం జితేంధర్,ముత్యాల ప్రబాకర్ రెడ్డి, మేగి నర్సయ్య,వనం ఎల్లయ్య,బోమ్మకంటి రాజయ్య,శ్రీరామోజీ ప్రవీణ్,దీటీ నర్సయ్య,సనుగుల ఈశ్వర్,నేవూరి వెంకట నర్సింహా రెడ్డి,రావుల ఎల్లారెడ్డి, సందుపట్ల లక్ష్మారెడ్డి,గంట వెంకటేష్ గౌడ్,రావుల ముత్యం రెడ్డి,బందారపు బాల్ రెడ్డి,చెట్కూరి కృష్ణమూర్తి గౌడ్, నేవూరి శ్రీనివాస్ రెడ్డి,గన్న మల్లారెడ్డి, బోమ్మకంటి రవీందర్ గుప్తా, పంచా యతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, మహిళా భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఆశ్విణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి డాక్టర్ ఆరవింద్ లు స్వామి వారి కళ్యాణం సందర్భంగా పాల్గొన్న భక్తులకు భోజనాలు సమకూర్చారు.

# నా కొడుకుకు ప్రాణభిక్ష పెట్టండి

**-ఆర్థిక సహాయం కోసం తల్లి ఎదురుచూపులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 03 :** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవి - బాలకృష్ణ దంపతులకు ఒక కొడుకు ఒక కూతురు కలరు.కొడుకు విగ్నేష్, మహర్షి స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు.విగ్నేష్ కు రెండవసారి లివర్ ఆపరేషన్ ముస్తాబాద్ లోని పీపుల్స్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి జరగనుంది.ఈ కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం తల్లి మాధవి దాతలను కోరుతుంది.ఈ దంపతులకు తల్లి, తండ్రి లేరు.బాలకృష్ణ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఐడియా కంపెనీలో సిమ్స్ సేల్స్ చేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం వీరిది. ఉండడానికి ఇల్లు కూడా లేదు.ఈ క్రమంలో కొడుకు విగ్నేష్‌కు 3 సంవత్సరాల వయసులో లివర్ వ్యాధి సోకింది. అప్పుడు వైద్యం కోసం, లివర్ సర్జరీ కోసం దాదాపు 8 లక్షల వరకు అప్పులు చేసి సర్జరీ చేయించారు. మళ్లీ కొన్ని నెలల నుండి విగ్నేష్ అనారోగ్యానికి గురికాగా మళ్లీ వైద్యులు లివర్ ఆపరేషన్ చేయాలని సూచించారు.ఆపరేషన్ కు 3 లక్షల పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.అప్పుడు జరిగిన సర్జరీకి తెచ్చిన అప్పులే ఇంకా 5లక్షలు ఉందని మాధవి రోదిస్తూ తెలిపింది.విగ్నేష్ అనారోగ్యానికి గురికాక ముందు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడం జరిగింది.బ్రతకడానికి కష్టంగా ఉండగా సొంత ఇంటి కల నిజమైందని సెల్ఫోన్ సిమ్ములు అమ్ముతూ హోమ్‌లోన్ ఈఎంఐ లు కట్టుకుంటున్నారు.ఈ క్రమంలో విగ్నేష్ కు మళ్ళీ లివర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చు లేక ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ కొడుకు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని దాతలను ఈ దంపతులు వేడుకుంటున్నారు.మాధవి సెల్ ఫోన్ పే 9133934308 నెంబర్‌కు నేరుగా దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ పరీక్షలు

**-షుగర్ లెవెల్ తెలుసుకుంటే, మీ ఆరోగ్యం మీ చేతిలో ఉంటుంది- డాక్టర్ శరణ్య యాదవ్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 3 :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి మైదానంలో ఉచిత డయాబెటిక్ పరీక్షా శిబిరంలో ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ పాల్గొని డయాబెటిస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ డయాబెటిస్ అనేది నిశ్శబ్ద వ్యాధి అని, ప్రతి ఒక్కరూ తమ రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం,క్రమమైన వ్యాయామం మరియు ఒత్తిడి నియంత్రణ ద్వారా డయాబెటిస్‌ను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నవంబర్ నెలను డయాబెటిస్ అవగాహన నెలగా గుర్తించి, క్లబ్ తరఫున ఉచిత పరీక్షలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 1500 మందికి పైగా ఉచిత డయాబెటిక్ పరీక్షలు చేయగా, ఈ సంవత్సరం రామగిరి మండలం లోని అన్ని గ్రామాల్లో 2000 మందికి పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు జి.ఎల్.టి. డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ ఇనుగుర్తి రమేష్, జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు మరియు క్లబ్ సభ్యులు సహకారం అందించడం జరిగింది. అలాగే జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అవసరమైన మెడికల్ కిట్‌ను క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డికి అందజేయగా క్లబ్ తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ గ్రామంలో కూడా ఉచిత డయాబెటిక్ పరీక్షా శిబిరాన్ని నిర్వహించాలనుకుంటే క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ 9014255745 ను సంప్రదించాలని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, సభ్యులు అసం తిరుపతి, తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

**-టిఆర్‌జిపిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నరసింహులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 3 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ జమ్మికుంట బాలురు గురుకుల పాఠశాల కళాశాల లోని విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు..వచ్చిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర నాయకుడు దార మధును గేట్ వద్ద అడ్డుకుని,గురుకులలోకి ప్రవేశం నిరాకరించి దురుసుగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ తీరును తెలంగాణ రెసిడెన్షియల్ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది. విద్యార్థుల చదువు,ఆరోగ్యం,భోజనం,భద్రత హాస్టల్ పరిస్థితులను పర్యవేక్షించ డానికి నాయకులు వస్తారు. వారిని అడ్డుకోవడం అనేది కేవలం విధి లంఘన మాత్రమే కాదు విద్యార్థుల సంక్షేమాన్ని అవమానించే చర్య కూడా..ఈ సందర్భం గా టి ఆర్ జి పి ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నరసింహులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సంబంధిత ప్రిన్సిపాల్ పై తక్షణమే డిపార్ట్మెంట్ యాక్షన్ తీసుకొని సస్పెండ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల పాఠశాల కళాశాలల్లో పేరెంట్స్ కమిటిస్ సందర్శనను గురుకులాల సొసైటి కార్యదర్శిలు అధికారికంగా అనుమతించి,ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు వెంటనే జారీ చేయాలి. పిల్లల పట్ల నిర్లక్ష్యం, పేరెంట్స్ వాయిస్ ను అడ్డుకోవడం విద్యార్థుల హక్కులు, భద్రత, సంక్షేమాన్ని కాపాడటంలో టి ఆర్ జి పి ఏ కఠినంగా నిలబడుతుందని పేర్కొన్నారు.

## రామగిరి గెస్ట్ హౌస్ టెండర్‌పై విజిలెన్స్‌కి ఫిర్యాదు చేస్తాం

**-జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 3 :** సింగరేణి ఆర్జీ-3 ఏరియా లోని రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ పై విజిలెన్స్ కి ఫిర్యాదు చేస్తాం. సింగరేణి లో ఎక్కడ లేని విధంగా రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ కు ఈఏండి రూ.95,370/- ఏర్పాటు చేశారు. అన్ని ఏరియాలలో ఈఎండి లేకుండా టెండర్లు పిలుస్తున్నారు. కానీ ఆర్జీ-3 డివిజన్ లో ఈఎండి ఏర్పాటు చేసి రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ ను పిలిచారు. ఈ టెండర్ లో 152 మంది పాల్గొన్నారు. ఇక్కడ లేని విధంగా ఆర్జీ-3 లో ఈఎండి ఏర్పాటు చేసి టెండర్ పిలవడం పై విజిలెన్స్ కు పిర్యాదు చేస్తాం. అదే విధంగా రామగిరి గెస్ట్ హౌస్ టెండర్ ను రద్దు చేసి తిరిగి ఈఎండి లేకుండా టెండర్లు పిలవాలని డిమాండ్ చేస్తున్నాం. టెండర్ డ్రా తీసి సుమారు రెండు నెలలు పూర్తి అయిన ఈఏండి ని ఇంత వరకు కాంట్రాక్టర్ లకు తిరిగి చెల్లించలేదు. రూ.కోటి 50 లక్షల డబ్బులను సింగరేణి సంస్థ వద్ద మూడు నెలలు ఉన్నాయి. సింగరేణి నిబంధన ప్రకారం టెండర్ డ్రా తీసిన మరుసటి రోజు ఈఎండి ని తిరిగి చెల్లించాలి. కానీ ఇప్పటివరకు ఈఎండి చెల్లించలేదు. వెంటనే చెల్లించాలని మొల్మూరి శ్రీనివాస్ కోశారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన ఉపాధ్యాయులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 3 :** కమాన్‌పూర్ ఎంపిడిఓ గా నూతనంగా వచ్చిన సాదినేని ప్రియాంకను పి ఆర్ టి యు ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రూప్ వన్ అధికారిగా నియమితులై మొదటిసారిగా కమాన్ పూర్ మండల పరిషత్ అధికారినిగా నియమితులై రాగా ఆమెను పి ఆర్ టి యు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు రమేష్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు నాంపల్లి రాజ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు పడాల సతీష్ మెరుగు రాజు సూది రెడ్డి శ్రీనివాస్ కర్రి మధుసూదన్ రెడ్డి మండల సతీష్ సిఆర్పి ప్రభాకర్ గుప్తా తదితరులు సత్కరించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ...బీజేపీ ధర్నా..

**-అంబేద్కర్ విగ్రహానికి వినతి**
**-నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన**
**-ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**
**-ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగిస్తామని బీజేపీ నేతల ఉద్ఘాటన**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, నవంబర్ 3 :** కమాన్‌పూర్ మండలం లోని ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ ఉగాదించారు.ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి బస్టాండ్ వద్ద భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు రహదారి పై బైటయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ధర్నా.. అనంతరం బీజేపీ నాయకులు మండలంలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. నినాదిస్తూ.. ర్యాలీగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు చేరుకుని ఎంపీడీవో ప్రియాంక కు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా...బీజేపీ నాయకులు మాట్లాడుతూ...కమాన్‌పూర్ మండలం లో ప్రజా సమస్యల పరిష్కారంపై బీజేపీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరిగిం దన్నారు.ఇక రానున్న రోజుల్లో కూడా వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రం లో ముఖ్యమంత్రి తదుపరి స్థానంలో అంతే ప్రాధాన్యత కలిగిన మంత్రిగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గంలోని కమాన్ పూర్ మండలంలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆరోపించారు.ఎన్నికల వేల ఇచ్చిన హామీలు నేటికీ ఆచరణ అమలు కాకుండా అటకేక్కాయని ఎద్దేవా చేశారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం గడుస్తున్న నేటికీ ఆ పార్టీ ఇచ్చిన హామీలు హామీలుగానే మారాయని ఇంకెన్నాళ్లకు అమలు చేస్తారంటూ ప్రశ్నించారు.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కమాన్ పూర్ మండలంలోని సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని కోరారు.లేనియెడల రానున్న కాలంలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం పై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, మాజీ మండల శాఖ అధ్యక్షులు జంగపల్లి అజయ్, ఇరుగురాల పోచం, బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్ లతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 3 :**

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 369 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధి కారులు,సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇళ్ల వివరాలు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఇక ఉద్యమమే..

**-టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 3 :** ఉపాధ్యాయులు, విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని,లేకుంటే ఉద్యమానికి సన్నద్ధం అవుతామని తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి స్పష్టం చేసారు.సోమవారం సాయంత్రం హుజూరాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో జరిగిన టీటీయూ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నప్పటికి వారి హక్కులు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై సీరియస్‌గా దృష్టి పెట్టాలని డిమాండ్ చేసారు.డి.ఏ.లు మంజూరు చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని,పెండింగ్ బిల్లులు, రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ చెల్లింపులు వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఉపాధ్యాయుల గ్రూప్ ఇన్సూరెన్స్,జనరల్ ప్రావిడెంట్ ఫండ్, మెడికల్ బిల్లులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని,వీటిని ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, భవనాలు, తాగునీటి సదుపాయాలు, టాయిలెట్స్, డిజిటల్ క్లాస్‌రూమ్స్ వంటి మౌలిక వసతులు తగిన స్థాయిలో లేవన్నారు. విద్యా బోధనలో నాణ్యత పెంచాలంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను తక్షణం పరిష్కరించకపోతే ఉద్యమ మార్గాన్ని అనుసరించాల్సి వస్తుందని అయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు గంప చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల ఈశ్వరయ్య, మండల శాఖ అధ్యక్షుడు దానంపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి యం. రాజేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, రావుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు పత్తెం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఓరుగంటి తిరుపతి, జమ్మికుంట మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దేవోజు నాగరాజు, వేణుగోపాల్, మాజీ మండల శాఖ అధ్యక్షుడు పొద్దుటూరి కిషన్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు బోరుగాల రాజయ్య, యస్.విజయలత, జి.రాధిక, వి.స్వర్ణలత దేవి, యస్.రాజేందర్, యం.సుధాకర్, గుజ్జ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ఏఎంసీ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 3 :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కూషణ రవి తండ్రి కుశన చంద్రయ్యను గోదావరిఖని ఆస్పత్రిలో పరామర్శించారు. చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతు ఆస్పత్రిలో చేరగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు చంద్రయ్యను పరామర్శించారు.అలాగే నాణ్యమైన చికిత్స చేయాలని వైద్యులను మంత్రి సూచించినట్లు వైనాల రాజు తెలిపారు.ఆయన వెంట గడ్డం శ్రీనివాస్ జూలపల్లి మాజీ వార్డు సభ్యుడు సాగర్ల సదయ్య యూసుఫ్ లల్లు బొజ్జ సతీష్ నల్లెల్లి శంకర్ పటేల్ కామెర నరేష్ తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**కరీంనగర్ క్రైం, నవంబర్, 03 :** సోమవారం రోజున ఉదయం కరీంనగర్ రూరల్ పరిధిలో వివిధ చోట్ల ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది, వివరాల్లోకి వెళితే గర్రెపల్లి గ్రామానికి చెందిన ఆవుల కుమార్ తండ్రి ఎల్లయ్యా అనునతడు తన యజమాని అయిన మహమ్మద్ ఇలియాస్ తండ్రి అబ్దుల్ రహీం ఆదేశాల మేరకు మరియు అన్నమల్ల శ్రీనివాస్ అనునతడు తన యజమాని అయిన మహమ్మద్ ఇలియాస్ ఖాన్ ఆదేశాల మేరకు బొమ్మకల్ శివారులోని మానేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తమ ట్రాక్టర్లలో తరలిస్తుండగా బొమ్మకల్లోని ఎస్ఎఫ్ఎస్ ఫంక్షన్ హాల్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు, మరియు సప్తగిరి కాలనీ కి చెందిన బొల్లం సంపత్ అనునతడు తన ట్రాక్టర్ నందు ఇసుకను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తుండగా రూరల్ పోలీసులు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది, మరియు పై ఐదుగురిని తహసీల్దార్ ముందు ప్రవేశపెట్టి బైండోవర్ చేయడమైనది, అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 03 :** ఆదివారం రోజున మధ్యాహ్నం సమయంలో నగునూరు గ్రామానికి చెందిన తాటికొండ కొమురయ్య వయస్సు 55 సంవత్సరములు మరియు అతని భార్య తాటికొండ నరసవ్వ లు కలిసి తన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై కరీంనగర్ నుండి నగునూరుకు వెళు చుండగా ఎదురుగా చొప్పదండి వైపు నుండి ఒక లారీ నంబర్ టీఎస్ జీరో టు యుఏ 8496 గలదాని డ్రైవరు చింతల రాజు తన లారీని అతివేగముగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి టీవీఎస్ ఎక్సెల్ ను టక్కరు ఇవ్%స్త్ర%గా టీవీఎస్ నడుపుతున్న తాటికొండ కొమురయ్య మరియు అతని భార్య నరసవ్వ గాయాలు తగిలి క్రింద పడగా వారికి బలమైన గాయములు తగలగా వెంటనే 108 కారులో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రాత్రి సుమారు 9 గంటల సమయంలో తాటికొండ కొమురయ్య మరణించి నాడు అని తన అన్న కొడుకు అయిన తాటికొండ మల్లేష్ పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా మృతుడు కొమురయ్య మరణానికి కారణమైన లారీ డ్రైవర్ మల్లేష్ పై కేసు నమోదు చేసి తదుపరి చర్య చేపట్టనైనది అని రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఈరోజు ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుడిపై శవపంచనామా జరిపి శవమును వారి బంధువులకు అప్పగించానైనది టక్కరిచ్చిన లారీ డ్రైవర్ పై చర్య తీసుకొని వాటి లారీని సీజ్ చేసి తనిఖీ నిమిత్తం వెహికల్ ఇన్స్పెక్టర్ కరీంనగర్ వద్దకు పంపనున్నట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# నిబంధనల ప్రకారం ఎరువుల విక్రయాలు చెయ్యాలి

**-ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (03) :** నిబంధనల ప్రకారం ఎరువుల విక్రయాలు చేయ్యాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు.మండలకేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఎరువుల విక్రయాలను తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్ ఈపాస్‌లో ఎరువుల అమ్మకాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలలో నిబంధనలు తప్పకుండా పాటించాలని, ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా ఈపాస్ ద్వారా చేపట్టాలని, విక్రయాలకి సంబందించిన రిజిస్టర్ తప్పనిసరిగా నమోదు చేయాలని, లేనిచో ఫర్టీలేజర్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుంద న్నారు.రైతులకి అవసరం మేరకే యూరియా విక్రయించాలని, అధిక మొత్తంలో కొందరికే ఇవ్వరాదన్నారు. రైతులు కూడా అవసరం మేరకే యూరియా కొనుగోలు చేసి కృత్రిమ కొరత సృష్టించకుండ సహకరించా లన్నారు.ఈకార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ బద్దం గోపి,వైస్ చైర్మన్ జిలాల పవన్ ,సిఈఓ మంత్రి సతిష్, సిబ్బంది రాంప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక కార్తీక సోమవార వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక సోమవారం క్షేత్రా నికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకు న్నారు.కార్తీక మాసాంతర్గత పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ అధికమైంది. కార్తీకమాసం అన్ని మాసములలో,అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతూ,ఈ మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం,ఉపవాసం పురాణ పఠనం, శ్రవణం,దీపారాధనం,దీప దానం, తులసిమాల ధారణం,సాలగ్రామ పూజ, దైవ పూజ,వనభోజనం కాగా, ప్రధానం గా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది నదీ స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాల కోసం భక్తులు రావడం ఆనవాయితీ.

**కార్తీక సోమవార ప్రత్యేకత:**

కార్తీక సోమవారం పర్వదినానికి ప్రత్యేకత ఈ ఉంది. శివునికి కార్తీక సోమవారం అత్యంత ప్రియ కరమైన దినం.జాతికుల రహితంగా ఈరోజంతా ఉపవాసం ఉండి నదీ స్నానమాచరించి, శక్తికొద్దీ దాన ధర్మాలు చేసి,శివుని బిల్వ పత్రాలతో పూజించి,ఆబిషేకించి, అథమంగా రాత్రి నక్షత్ర దర్శన అనంతరం భజించి,భుజించి రాత్రంతాజాగరణ చేసి,పురాణ శ్రవణం గావించాలని పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి.సోమవారం శివపూజ చేస్తే కైలాస ప్రాప్తి, విష్ణుపూజ గావిస్తే వైకుంఠ ప్రాప్తి కలగగలదని స్కంద పురాణం చెపుతున్నది.సోమవారం శివాలయాలలో ఆవునేయితో, కొబ్బరి నూనెతో, అవిసె నూనెతో, విప్పనూనెతో అథమంగా ఆముదంతో దీపాలు వెలి గించాలని శాస్త్ర వచనం.ఈ నేపథ్యం లోనే నదీస్నానం,దైవ దర్శనార్థం భక్తు లు క్షేత్రానికి ఆరుచెంచారు. ఉదయా త్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి,దైవ దర్శనార్థం దేవస్థానంలోని ప్రధానాల యాలకు తరలి వెళ్ళారు.వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో పవిత్ర జలాలతో స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు.



ప్రధానాలయాలైన శ్రీయోగా నంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ,శ్రీవేంక టేశ్వర, వేణుగోపాల,యమ ధర్మరాజు, ప్రసన్నాంజనేయ శ్రీరామ లింగేశ్వరాల యాలలో ఉదయం 5గంటల నుండి ప్రత్యేక అర్చనలు,పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను ఈఓ శ్రీనివాస్ జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తలు నిర్వహించగా, సాంప్రదాయాచరణా సక్తులైన భక్తులు పాల్గొన్నారు. మొక్కులు తీర్చు కున్నారు. దేవస్థానంలోని ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలొనరిం చారు. భక్తిపార్శ్యం తో ముత్తయిదువలు ఉసిరిక చెట్టు చుట్టూ సనాత అచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. ఉసిరికలను దానం చేసుకున్నారు. విష్ణు అర్పణ కై వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో రొప్పులలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు.శ్రీరామలింగే శ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలు ఆచరించారు. పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయసిద్ధ పూజలను నిర్వహించారు.

## మానవత్వం చాటుకున్న జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 3 :** కడుపు ఆకలి తట్టుకోగలిగాడు కానీ తల్లి నొప్పి మాత్రం తట్టుకోలేకపోయాడు ఓ కుమారుడు..! జగిత్యాలలో మానవత్వం మళ్లీ మెరిసింది.. తల్లిని భుజాన వేసుకుని నడుస్తున్న ఓ కుమారుడి దృశ్యం చూసిన వారంతా కళ్లతుడుచుకున్నారు. అనారోగ్యంతో ఉన్న తల్లిని చూపించడానికి నిజామాబాద్ నుంచి జగిత్యాలకు వచ్చిన దీపక్ జేబులో పైసా లేకపోయినా ప్రేమ మాత్రం అపారం..! మహిళలకు ఉచిత బస్సు సదుపాయం ఉన్నందున తల్లిని తీసుకుని బస్టాండ్ వరకు వచ్చాడు కానీ... ఆటో డ్రైవర్ 50 రూపాయలు అడగగానే జ్బే ఖాళీ దాంతో తల్లిని భుజాన వేసుకుని నడవసాగాడు.ఆ దృశ్యం చూసి అక్కడున్న వారంతా మౌనమయ్యారు, హృదయాలు కరిగిపోయాయి. అప్పుడే అక్కడుగా వెళ్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆ దృశ్యం చూసి కదిలిపోయారు. తన కారులో వారిని ఆస్పత్రికి తీసుకెళ్లి, చికిత్స పూర్తయ్యాక తిరిగి బస్టాండ్ వద్దకు చేర్పించారు. ఎమ్మెల్యే ఔదార్యం, కుమారుడి తల్లిపై ప్రేమ రెండూ కలసి జగిత్యాలలో మానవత్వానికి నూతన నిర్వచనాన్ని ఇచ్చాయి.

## ముందస్తు వ్యాధి నిర్ధారణతోనే సంపూర్ణ ఆరోగ్యం



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 3 :** ముందస్తు వ్యాధి నిర్ధార ణతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండ వచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు.సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో వాకర్స్,ఆర్ఎస్ఎస్ సభ్యులకు ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 106 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 12 మంది ని గుర్తించి షుగర్ వ్యాధి వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు.నవంబర్ మాసంలో ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డయాబెటిక్ కోఆర్డినేటర్ డిసి బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, బొమ్మ కంటి నవీన్,గంట్యాల ప్రవీణ్,ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్, ప్రణయ్,మాజీ సర్పంచ్ డాక్టర్ రాజా రెడ్డి,ఆర్ఎస్ఎస్ సభ్యులు గాజంగి అశోక్,సింగని రాందాస్,సతీష్,వాకర్స్ సభ్యులు బందెల శ్రీనివాస్,పుర్రె శ్రీని వాస్,చెంగలి గంగాధర్, తాటిపాముల మల్లికార్జున్, ప్రసాద్,దేవ రాజాం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వనరుల కేంద్రంలో యుడైస్ పై శిక్షణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో  వనరులకేంద్రంలో సోమవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యుడైస్ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి  బండారి మధు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన యుడైస్ పోర్టల్ లో విద్యార్థులు సంఖ్య వివరాలు,పాఠశాల సంబంధించిన కచ్చితత్వంతో మౌలిక వసతుల వివరాలను నమోదు చేయలని సూచించారు. దీని ద్వారానే పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు, గ్రాంట్స్ కానీ రావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే కార్యక్రమాలు అయినటువంటి ఈఎల్ ఎన్,ఎల్ ఐ పి  కార్యక్రమాలను కూడా విజయవంతంగా అమలు చేయలనిసూచించారు.ఈకార్యక్రమంలో  ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్  సిఆర్పిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణపై మావోయిస్టు పార్టీ ప్రకటన

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, నవంబర్, 03 :** తెలంగాణ రాష్ట్రంలో మరో ఆరు నెలల పాటు కాల్పుల విరమణను పొడిగిస్తూ మావోయిస్టు పార్టీ నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో లేఖ విడుదలైంది. తెలంగాణలో శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని.. అందుకు తెలంగాణ సర్కార్ కూడా స్పందించిందని పేర్కొంది. ఈక్రమంలో గత మే నెలలో ఆరు నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించామని తెలిపింది. ఇదే విధంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది.కాల్పుల విరమణను మరో 6 నెలల పాటు కొనసాగిస్తున్నామని.. గత ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించింది.ఈ క్రమంలో గత మే నెలలో తాము 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించాం.ఈ 6 నెలల కాలంలో అనుకున్న పద్ధతులను మా వైపు నుంచి అమలు జరిపి శాంతియుత వాతావరణం కొనసాగేలాగా వ్యవహరించాం.ఇదే శాంతియుత వాతావరణం కొనసాగాలని తెలంగాణ సమాజం కోరుకుంటోంది. కావున ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నాం.గతంలో కొనసాగిన విధంగానే మా వైపు నుంచి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషిచేస్తాం.ప్రభుత్వం వైపు నుంచి కూడా గతంలో వ్యవహరించిన విధంగానే ఉండాలని కోరుతున్నాం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ఇటువంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు, అన్ని సామాజిక వర్గాలు, సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతున్నట్లు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల అయ్యింది.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**చురకలు విలేకరి, కొడిమ్యాల, నవంబర్ 3 :** కొడిన్యాల మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మండల తహసీల్దార్ కిరణ్ కుమార్ అధికారులు, సిబ్బందికి సూచించారు. సోమవారం సెర్ప్ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని శుభ్రం చేసి,తేమశాతం చేసుకొని ధాన్యాన్ని తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకరావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం మల్లేశం,ఆర్ఎస్ఐలు కరుణాకర్,రాజారాం,సిసిలు శ్రీనివాస్, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలి

**-నిబంధనల సడలింపుతో రైతులకు ఊరట**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 3 :** ఆహార ధాన్యాల అమ్మకంలో నిబంధనలతో కూడిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తూకం చేపట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మక్కల, వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు పలు సమస్యలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు 18 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు నిబంధనలతో రైతులు నష్టపోతున్నారని, ఎకరాకు 30 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాశానన్నారు. ప్రభుత్వం పరిశీలించి 18 క్వింటాళ్ల నిబంధనను సడలించి ఎకరా 25 క్వింటాళ్లు కొనుగోలు చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు ఊరట లభించిందన్నారు. ధాన్యం అమ్మేందుకు రైతులకు వేలు ముద్ర నిబంధనలతో కౌలు,వలస రైతులు ఇబ్బందులు పడతారని పాసు పుస్తకం,వ్యవసాయ శాఖ అధికారులు పంట సాగును పరిగణలోకి తీసుకొని ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. అకాల వర్షానికి నేలకొరిగిన,ధాన్యం తడిసిన స్థానిక కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్ట వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తే ఎకరా 10 వేల చొప్పున నష్టపరిహారం అందిస్తుంద న్నారు.కొనుగోలు ప్రారంభమైనప్పటికీ తూకంలో జాప్యం జరుగుతుందని అధికారులు స్పందించి తక్షణమే తూకం చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో ఆహార ధాన్యాల్లో సగటు నాణ్యత ప్రమాణాలు మొక్కజొన్న 14 శాతం న్యూచర్, 6శాతం ఫారెస్ న్యూచర్ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్, తలారి రాజేష్, బత్తిని భూమయ్య, షాకిర్, జలంధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవతో ముందుకు...

**-ప్రభావతి రెడ్డి రాజకీయ వ్యూహంపై ఆసక్తి**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 3 :** సామాజిక సేవతో ముందుకు వెళ్తున్న పూసల ప్రభావతి రెడ్డి భవిష్యత్ రాజకీయ వ్యూహంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ప్రభావతి రెడ్డి -శేషాద్రి రెడ్డి దంపతులు హుజురాబాద్ లో స్థిరపడ్డారు.ఆమె స్వగ్రామం ఎల్కతుర్తి మండలం జీలుగుల. హుజురాబాద్ జూనియర్ కళాశాలలోనే ప్రభావతి రెడ్డి చదువు కుంది.మహిళలు బయటకురావాలంటేనే భయపడే 1980 రోజుల్లోనే ఆమె విద్యార్థి నాయకురాలిగా క్రియాశీలకంగా పనిచేసింది. హైదరా బాద్ లో, పలు ప్రాంతాల్లో వ్యాపారాలు తన భర్త ప్రోత్సాహంతో విజయవంతం గా నిర్వహించి మంచి పేరు తెచ్చు కుంది. చాలా కాలంగా బి ఆర్ ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఆమెపై తాజాగా మరింత క్రియాశీలకం గా పనిచేయాలనే ఒత్తిడి పెరుగుతోంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సహకారంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక భూమిక పోషించాలని ఆమె భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆమె రాజకీయ ముఖ్యులతో సమావేశం కావడం చర్చలు తన భవిష్యత్ వ్యూహంపై జరపడం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది. అత్యంత ప్రాధాన్యత కలిగిన పదవులకు ఆమె పోటీకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు హుజురాబాద్‌లో ముఖ్యుల సమీకరణాలు కూడా ఆమె వేగవంతం



గా చేస్తున్నట్లు సమాచారం. హుజురాబాద్ రాజకీయాల్లో ప్రభావతి రెడ్డి పాత్రపై జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి.

## 4.50కోట్లు అవినీతికి పాల్పడ్డ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్

# డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఇతర డాక్టర్లును సస్పెండ్ చేయాలి

**- కృష్ణ ప్రశద్ నుండి 4.50 కోట్లు రికవరీ చేయాలి**
**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**
**- తెలంగాణా ఆరోగ్యశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తాం**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, నవంబర్ 3 :** కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు డాక్టర్లపై వచ్చిన ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రూ.4.50 కోట్ల రూపాయల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి ఆ డబ్బులను రికవరీ చేయించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ అవినీతిపై హైదరాబాద్ లోని ?తెలంగాణా ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పిర్యాదు చేస్తాం తెలిపారు. కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్లో 2021 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి అక్రమాలపై అప్పటి %ణవీడనూ% లలితదేవి ఎంక్వయిరీ రిపోర్టు ప్రకారం అప్పటి సూపరింటెండెంట్ కృష్ణప్రసాద్, ఇతర డాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 4.50కోట్లు కు ఎలాంటి బిల్లులు, రసీదులు మరియు ఓచర్సు లేవని అన్నారు. జనరల్ హాస్పిటల్ ఐసీఐసీఐ, ఐవోబీ మరియు యూనియన్ బ్యాంకు యొక్క 2021 నుంచి 2024 వరకు సమగ్రంగా ఆడిట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2021 నుంచి 2024 వరకు ఎంక్వైరీ ఆఫీసర్ ఇచ్చిన రిపోర్టులో హాస్పిటల్ యొక్క హెచ్ డి ఎస్ నిధులు, కాయకల్ప నిధులు, టీవీవీపీ, టీఎస్ఎంఎస్ఐడీసీ, హాస్పిటల్ నిర్వహణకు ఉపయోగించే వాహనాలకు డీజిల్, పెట్రోల్ అయిన ఖర్చులు దాదాపు 4.50 కోట్ల రూపాయలు, వీటికి ఎక్కడ కూడా ఓచర్స్, బిల్లులు, రశీదులు, ఎలాంటివి సబ్మిట్ చేయలేదని ఎంక్వైరీ ఆఫీసర్ రిపోర్టులో పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కు అనేక రూపాలలో వచ్చే నిధులలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు . కానీ ఎంక్వైరీ రిపోర్టు ప్రకారం జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్పైన గాని, ఇతర డాక్టర్లపైన గాని ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం బదిలీ మాత్రం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇన్ని కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగినా వాటిని రికవరీ చేయకుండా డాక్టర్లను బదిలీ చేయడం, ఇప్పటికీ కూడా టీవీవీపీకి సూపరింటెండెంట్గా అవినీతి పరుడైన కృష్ణ ప్రసాద్ కొనసాగడం చాలా బాధకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి కంప్యూటర్ ఆపరేటర్ను సస్పెండ్ చేయడం, ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందనీ తెలిపారు. కలెక్టర్ గారు జోక్యం చేసుకుని సూపరింటెండెంట్ కృష్ణ ప్రసాద్ను, డాక్టర్లు అజయ్ కుమార్, మహ్మద్ అలీం, రత్నమాల, శ్రీనివాస్, జ్యోతి, నవీనలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఆన్లైన్ మోసాలకు

# పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

**-వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, నవంబర్ 3 :** రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ వ్యాపార మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి చెందిన ఎక్కలదేవి కృష్ణ అనే వ్యక్తి ఆన్లైన్ వ్యాపారంలో మోసపోయినట్లు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు నూతనంగా ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న వారి అడ్రస్లను గూగుల్ ద్వారా వెతికి తమ వద్ద ఇంటి నిర్మాణానికి సంబంధించిన సిమెంట్, ఇనుము,ఇతర సామాగ్రి తక్కువ ధరలకు అందిస్తామని నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు తమ ఫోన్ పే, పర్సనల్ నంబర్లకు, ఖాతాలకు వేయించుకొని మోసం చేస్తున్న పప్పుల శ్రీధర్, కోల్వాక్ క్రిష్ణ అనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 2 ఫోన్లు, డెబిట్, క్రెడిట్ కార్డులు, క్యాష్ బిల్లులు, రోటేషన్ బుక్కులు, ఓ కారును స్వాధీనం చేసుకున్నానని తెలిపారు.

# రాష్ట్రస్థాయి హాకీలో సత్తా చాటాలి



**-హాకీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్**
**-హాకీ టోర్నమెంట్కు క్రీడాకారుల ఎంపిక**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 3 :** త్వరలో మహబూబ్నగర్ జిల్లా వనపర్తి లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో జిల్లా జట్టు తమ సత్తా చాటాలని, తద్వారా రాష్ట్ర జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తీసుకురావాలని కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. అండర్ 14, అండర్ 17 బాలుర, బాలికల రాష్ట్రస్థాయి జట్టు సెలక్షన్స్ సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ హైస్కూలు మైదానంలో ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, ఎంఈఓ బి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా హాకీ క్రీడకు పెట్టని కోట అని అన్నారు. ఇక్కడి నుండి గతంలో ఎంతోమంది క్రాస్గా జాతీయస్థాయిలో రాణించారని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లా నుండి 170 మంది క్రీడాకారులు ఈ ఎంపిక కు హాజరయ్యారని తెలిపారు. ఇందులో నుండి అండర్ 14, 17 బాలుర బాలికల జట్లను ఎంపిక చేసామని వెల్లడించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జిల్లా తరఫున మీరు పాల్గొంటారని వివరించారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్ త్వరలోనే వనపర్తిలో జరుగుతుందని, ఈ టోర్నమెంట్లో ప్రస్తుతం ఎంపికైన చేసిన క్రీడాకారులు జిల్లా జట్ల తరఫున ఆడతారని తెలిపారు. గత ఏడాది హుజురాబాద్ లో జరిగిన అండర్ 14 టోర్నమెంట్లో జిల్లా బాలికల జట్టు గోల్డ్ మెడల్ సాధించిందని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ఈసారి ఎంపికైన క్రీడాకారులు మరోసారి గోల్డ్ మెడల్ తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముమ్మడి జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ వేముల రవికుమార్, తిరునహరి శ్రీనివాస్, సత్యానంద్, భాగ్యలక్ష్మి, అనిల్, శేఖర్, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు శ్యాంసుందర్, శంకర్, సజ్జు, నిమ్మటూరి సాయి కృష్ణ, రాజేష్, మోటపోతుల విక్రమ్, సాంబ, వంశీ, పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.